క్లుప్తంగా

కర్ణాటక మద్యం స్వాధీనం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పార్థసారథిన గర్ బస్టాండ్ పక్క వీధిలో కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా గురువారం దాడులు నిర్వహించినట్లు వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పార్థసారథినగర్‌కు చెందిన బోయ లక్ష్మి నారాయణ, అతనితండ్రి సత్తెన్నను అరెస్ట్ చేసి11 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

అవార్డు ప్రదానం


అవార్డు అందుకుంటున్న యుగేశ్వరిదేవి

ధర్మవరం: ధర్మవరం తహసీల్దార్ యుగేశ్వరిదేవికి నియోజకవర్గ ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిణిగా అవార్డు దక్కింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముకేష్‌కుమార్ మీనా, చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి నుంచి యుగేశ్వరిదేవికి మొమెంటో, ప్రశంసా పత్రం, రూ.15వేలు పారితోషికం అందుకున్నారు.

పురస్కారం అందజేత


పురస్కారం అందుకుంటున్న వీఎస్‌ఏ శివప్ప

కనగానపల్లి: మద్దెలచెరువులో పనిచేస్తున్న గ్రామ సిరికల్చర్ సహాయకులు (వీఎస్‌ఏ) కేఎల్ శివప్ప రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం పొందారు. గురువారం గుంటూరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హరికిరణ్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు మద్దెల చెరువు పంచాయతీ కార్యదర్శి సుధాకరరెడ్డి తెలిపారు.

నూతన కార్యవర్గం ఎంపిక


ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని సన్మానించిన మండల సమాఖ్య నూతన పాలక వర్గం

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి రూరల్ మండలం ఈశ్వరమ్మ మండల సమాఖ్య నూతన పాలక వర్గాన్ని గురువారం వైకేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా చెర్లోపల్లికి చెందిన దుద్దుకుంట పుష్పలత, ఉపాధ్యక్షురాలిగా పెడపల్లికి చెందిన శివమ్మ, కార్యదర్శిగా విజయాబాయి, సహాయ కార్యదర్శిగా గంగరత్న, కోశాధికారిగా ఏ. గంగరత్నను ఎంపిక చేశారు. ఏపీఎం శివమ్మ, మండల ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, తిప్పారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పాలకవర్గం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించింది.

ఆ రోడ్డును అడ్డుకున్నది ఆయనే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి: పట్టణంలోని రాయలసీమ సర్కిల్ నుంచి కోనేరు వరకూ రోడ్డు విస్తరణ పనులను కోర్టుకెళ్లి అడ్డుకున్నది ఆయనే కదా..అంటూ టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్‌ను ఉద్దేశించి కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. 'ఆయన తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే ఆ రోడ్డు పనులను అడ్డుకున్నారు. తాను పట్టణాభివృద్ధి చేయాలని తాపత్రయ పడుతుంటే అభివృద్ధిని ఎలా అడ్డుకోవాలో అనేది వారి పని' అని దుయ్యబట్టారు. 'తాను సొంత నిధులతో హిందూపూర్ సర్కిల్‌లో రోడ్డు మరమ్మతు పనులు చేయిస్తున్నానని ఆయన చిల్లర డ్రామాలు ఆడుతున్నారు. ఎవరో కాంట్రాక్టర్ రూ.50 వేలతో కంకర పంపితే సొంత నిధులని చెబుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్న 5 ఏళ్ల పట్టణాభివృద్ధిని విస్మరించి ఇప్పుడు మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మరు. హిందూపూర్ సర్కిల్‌లో రోడ్డు విస్తరణను అడ్డుకోవడంతో ప్రజలు దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతుండటాన్ని చూస్తున్నాం. ఎవరు అడ్డుకున్నా సరే అభివృద్ధి చేసి తీరుతా..' అని ఎమ్మెల్యే చెప్పారు.

రేపు గడప గడపకూ....

నల్లచెరువు: ఓరువాయి సచివాలయ పరిధిలోని మల్లిరెడ్డిపల్లి, మందాలవారిపల్లి, బోయపల్లి, గురికానిపల్లి, కుమ్మరవాండ్లపల్లి గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని ఎంపీపీ కె.రమణారెడ్డి తెలిపారు.

సమావేశం వాయిదా

ముదిగుబ్బ: పుట్టపర్తి-ముదిగుబ్బ రహదారి నిర్మాణం కోసం దొరిగిల్లు, గుంజేపల్లి, నక్కలగుట్టపల్లి, మంగళమడక గ్రామాల పరిధిలో భూములు కోల్పోతున్న రైతులతో ఈనెల 27 నిర్వహించాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు తహసీల్దార్ నాగేంద్ర తెలిపారు.

గణతంత్రం..మువ్వన్నెల సంబరం


జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి

రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని పురస్కరించుకొని గురువారం గణతంత్ర వేడుకలు మిన్నంటాయి. ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగింది.వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లోని విద్యా సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గణతంత్ర వేడుకల ఆవశ్యకతను వివరించారు.


వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


త్రిలింగేశ్వర స్వామికి మువ్వన్నెల అలంకరణ

ధర్మవరం/ ధర్మవరం అర్బన్: ధర్మవరంలో ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. కోర్టు ప్రాంగణంలో జడ్జిలు గీతావాణి, శివపార్వతి, రమ్యసాయి, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ తిప్పేనాయక్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రాజా జాతీయ జెండాను ఎగురవేశారు.

తాడిమర్రి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ డి.లక్ష్మీనారాయణ, జడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం జగన్మోహన్, సర్పంచ్ బండారు బాలమ్మ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

బత్తలపల్లి: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుర్రం వనజ, ఎంపీడీఓ సాయిమనోహర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ ఓబిరెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ టీవీ శ్రీహర్ష పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, ఎంపీటీసీ కోటి నరేష్, కోఆప్షన్ కరీంసాబ్ పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో, బుక్కపట్నం సచివాలయ ఆవరణలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవర్దన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, కేశప్ప పాల్గొన్నారు.

ఓడీ చెరువు: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ పోలప్ప, ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మెన్ లక్ష్మిరెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్, ఏఎస్‌ఐ కిషోర్‌రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్రశాంతి నిలయం: సత్యసాయి డీమ్డ్ టుబి యునివర్శిటీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాయిగిరిధర్ గౌరవ వందనం స్వీరించి జాతీయ జెండాను అవిష్కరించారు. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందేశం వినిపించారు. సత్యసాయి విమానాశ్రయంలో డైరెక్టర్ సాయినాథ్ జాయతీ జెండాను అవిష్కరించారు. సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో డైరెక్టర్ డాక్టర్ గురుమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు సంస్కృతీ విద్యాసంస్థ కళాశాల మైదానంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సెంథిల్ కుమార్ జాతీయ జెండాను అవిష్కరించారు. డీన్ బాల కోటేశ్వరి పాల్గొన్నారు.

తలుపుల: కార్యాలయాల్లో తహసీల్దార్ క్రాంతికుమార్, ఎంపీపీ రఫినాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మగ్బుల్‌బాషా జాతీయజెండా ఎగురవేశారు.

కదిరి అర్బన్: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. జడ్పీటీసీ రాధాబాయ్, ఎంపీడీఓ సుధామణి, ఎంపీటీసీ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈటెరాము, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవినాయక్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ గోపాల్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సద్గురుడు, కేజీబీవీ పాఠశాలలో ఎస్‌ఓ రూపారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, ఈఓఆర్డీ మనోహర్, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట: తహసీల్దార్ రవి, ఎంపీడీఓ ఆంజినప్ప, వైద్యాధికారులు మహేశ్వరమారుతి, బాబా ఫకృద్దీన్, ఎంఈఓ క్రిష్టానాయక్, పశువైద్యాధికారి చెన్నకేశవనాయక్, ఎస్‌ఐ మలికార్జునరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, వైఎస్ ఎంపీపీ గంగోజమ్మ, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ రహంతుల్లా, భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున, సీఐ నిరంజన్‌రెడ్డి, పశువైద్యాధికారి శ్రీహరినాయక్‌లు ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నల్లచెరువు: మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అమడగూరు: ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

తనకల్లు: ఎంపీడీఓ కార్యాలయంలో ఏంపీడీఓ పూల నరసింహులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాంభూపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు.

పుట్టపర్తి అర్బన్: మున్సిఫ్ కోర్టులో జడ్జి రాకేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగిరెడ్డి జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అశోక్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ బాబ్జాన్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటరమణ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొత్తచెరువు: డీఈఓ కార్యాలయంలో డీఈఓ మీనాక్షి, ఏడీ నాగరాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజినేయులు రెడ్డి, డీటీ వెంకటరెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి, జెడ్పీటీసీ గంగాదేవి, ఎంపీడీఓ సిద్దారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ జయనాయక్, ఎస్‌ఐ లింగన్న, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటరమణనాయక్ తదితరులు జెండాను ఎగుర వేశారు.

కనగానపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో పీవీ రమణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ హనుమంతరెడ్డి, వైకేపీ కార్యాలయంలో ఏపీఎం హేమలత, సహకార సొసైటీ, గ్రంథాలయ కార్యాలయాల్లో అధ్యక్షుడు వలిగొండ భాస్కర్, డైరెక్టర్ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ హాజరయ్యారు.

చెన్నేకొత్తపల్లి: తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అంజలి పోలీస్ స్టేషన్‌లో సీఐ చిన్న గౌస్ జెండా ఆవిష్కరించారు.

రామగిరి: తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ ఎం పీడీఓ ఆజాద్, ఎస్‌ఐ జనార్దన్‌నాయుడు ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

ముదిగుబ్బ: తహసీల్దార్ నాగేంద్ర, సీఐ కంబగిరి రాముడు, ఎంపీపీ ఆదినారాయణ ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నారాయణరెడ్డి పతాకావిష్కరణ చేశారు.


కదిరి: జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటేశ్వరరావు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి రాకేష్


ధర్మవరం అర్బన్: గణతంత్ర వేడుకల ఆవశ్యకతను వివరిస్తున్న జడ్జిలు

రాజ్యాంగ విలువలే స్ఫూర్తిగా జగనన్న పాలన

• ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి

కదిరి: రాజ్యాంగ పీఠికలోని మార్గదర్శక సూత్రాలను గౌరవిస్తూ, ప్రజాస్వామిక విలువలతో సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తూ గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటుతో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారని కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఉర్దూ పాఠశాల, మదరసాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలోని ప్రతి పదాన్ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న ఘనత ఏపీ సీఎంకే దక్కుతుందన్నారు.

జెండాను ఆవిష్కరించిన న్యాయమూర్తి: కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రాఘవేంద్ర, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భవ్య కిషోర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నటరాజ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుధామణి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆర్‌ఎం కార్యాలయంలో ఆర్‌ఎం రవీంద్రనాథ్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. కదిరి జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎస్.ప్రతిమ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మీనాక్షి సుందరి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్‌చైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగం పౌరులకు రక్షణ కవచం

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: ప్రపంచ అత్యుత్తమ రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం ఒకటని, రాజ్యాంగం పౌరులకు రక్షణ కవచం లాంటిదని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పుట్టపర్తిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు రాజేంద్ర ప్రసాద్, పట్టాభిసీతారామయ్య వంటి మహనీయుల స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మి, తిప్పన్న, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, ఎంపీపీ రమణారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కేశప్ప, పట్టణ, మండల కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు రుషీకేశవరెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, సూర్యాగౌడ్ చెరువుభాస్కర్‌రెడ్డి, ఈశ్వరమ్మ, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి తదితరులు పాల్గొన్నారు. సత్యసాయి విద్యాసంస్థలలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు ఆర్‌జే రత్నాకర్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి , డీఎస్పీ కార్యాలంలో డీఎస్పీ యశ్వంత్ కుమార్, ఆర్టీసీ డిపోలో ఇనయతుల్లా, బీడుపల్లి సమీపంలో సంస్కృతి విద్యాసంస్థలో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో, గణేష్ సర్కిల్‌లో యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది.


ఎన్పీకుంట: త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాము


కదిరి అర్బన్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి


బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వనజ


తాడిమర్రిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి


బుక్కపట్నంలో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి



లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

• రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడురూరల్: సీఎం వైఎస్ జగనన్న నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గడప గడపకూ వెళ్తుంటే ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన ఇందుకు నిదర్శనమన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ పరిధిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకూ వెళ్తుంటే మహిళలు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు.

ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం : ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఉనికికోసం పాట్లు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. టీడీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాలను విస్మరించారన్నారు. జగనన్న వారిని అక్కున చేర్చుకొని వారికి పెద్దపీట వేశారన్నారు. టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారడంతో ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వారు చెప్పుకునేకి ఏమీలేకనే ప్రభుత్వంపై బురద జల్లుతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని టీడీపీ కుట్రలు చేస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్ర, పార్టీ మండల కన్వీనర్ పవన్, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓబుగారి హరినాథరెడ్డి, బీసీ సెల్ నాయకులు ధనుంజయయాదవ్, సర్పంచ్ అంజియాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గౌస్, గుజ్జల ఈశ్వరయ్య, భానుకోట శివ, బాలకృష్ణ, వై.రామకృష్ణారెడ్డి, గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి, రామాంజి, అశోక్, లాల్‌స్వామి, కె.రామాంజి, ఓబిరెడ్డి, వెంకటేశు, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: పట్నం గ్రామంలో జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎడ్లబండ్ల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీలను ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంప్రదాయ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కాగా ముదిగుబ్బ మండలం కొడవల్లపల్లికి చెందిన నాగేంద్ర ఎడ్లు, అదే మండలం ఈదులపల్లికి చెందిన క్రిష్ణారెడ్డికి చెందిన ఎద్దులు, పుట్టపర్తి మండలానికి చెందిన సాయి తేజశ్విని ఎద్దులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. రూ.30, రూ.20, 15 వేలు అందజేశారు. ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, నాయకులు లింగాల మధుసూదన్‌రెడ్డి, వంశీరెడ్డి, ఎంపీటీసీ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే


పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: పట్టణంలోని 25వ వార్డు పోలీస్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ పార్కును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. మున్సిపల్ సాధారణ నిధులు, దాతలు దాతలు నిమ్మచంద్ర, రిటైర్డ్ ఎస్‌ఐ సూర్యనారాయణ, కనేకంటి గోపాల్‌రెడ్డి, కేపీ ప్రసాద్, పెద్దకోట్ల రాజు, అబుబకర్ సహకారంతో ఈ పార్కు నిర్మించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్‌లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు వరించిన అవార్డులు

కదిరి అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనోద్దీన్ జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ డిపో మేనేజర్‌గా అవార్డు అందుకున్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ రామక్రిష్ణ, ఉత్తన్న, శ్రీనివాసులు, లక్ష్మీనరసమ్మ, శ్రీధర్,గోపాల్‌నాయక్, రవీంద్ర, శ్రీనాథ్‌లు అవార్డు అందుకున్నారు.

తాడిమర్రి: ఎస్‌ఐ డి.లక్ష్మీనారాయణ, తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ దినేష్, ఉపాధి హామీ పథకం ఈసీ అశోక్ కుమార్‌రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్ సింఘ్ అవార్డులు అందించారు.

బత్తలపల్లి: ఆరోగ్య పర్యవేక్షకులు వేమారెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

నల్లమాడ: నల్లమాడ సీఐ నిరంజన్‌రెడ్డి, పట్టుపరిశ్రమ శాఖ సాంకేతిక అధికారి తలమర్ల చంద్రశేఖర్ ఉత్తమ సేవా పతకాలు అందుకున్నారు.

ముదిగుబ్బ: ఉత్తమ ఫ్యామిలీ ఫిజిషియన్‌గా మలకవేమల క్రాస్ పీహెచ్‌సీ డాక్టర్ నాగేంద్ర నాయక్, ఉత్తమ ఎస్‌ఐగా హేమంత్‌కుమార్ అవార్డులు అందుకున్నారు.

అమడగూరు: ఆర్‌ఐ ఈశ్వరయ్య, సెరికల్చర్ అధికారి చంద్రశేఖర్ అవార్డులు అందుకున్నారు.

కదిరి అర్బన్: వెలుగు కార్యాలయం కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బాబ్జాన్ జిల్లా ఉత్తమ సీసీ అవార్డు అందుకున్నారు.

నల్లచెరువు: కదిరి ఏపీఎస్ ఆర్టీసీ డిపో ట్రాఫిక్ సూపర్‌వైజర్ ఉత్తన్న అవార్డు అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న ఆర్టీసీ డిపో డిఎం మైనోద్దీన్


కదిరి అర్బన్: కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బాబ్జాన్


తాడిమర్రి: జూనియర్ అసిస్టెంట్ దినేష్


పట్టుపరిశ్రమ శాఖ చంద్రశేఖర్


ముదిగుబ్బ: ఉత్తమ ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ నాగేంద్ర నాయక్

ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు

ధర్మవరం అర్బన్: తన ఉద్యోగం ఇప్పిస్తామని లైన్‌మెన్లు ప్రసాద్, అశ్వర్థనారాయణలు హామీ ఇచ్చారని విద్యుత్ సబ్‌స్టేషన్ కాంట్రాక్ట్ ఉద్యోగి వెంకటరమణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తనను మోసం చేసి ఉద్యోగం రాయించుకున్నారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం విచారించారన్నారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం


జయరాంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నకోట్ల గ్రామానికి చెందిన జయరాంను గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. ఆదైర్య పడవద్దని తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.